# సమాజమా? వర్ధిల్లు!

❋

రచన : శ్రీ ఎం. వి. జె. భువనేశ్వరరావు



(రచయిత)

[దుష్టులు, సత్యనిష్ఠులు, నీచులు, న్యాయస్థులు, నీతిపరులు, అవినీతిపరులు, దొంగలు - దొరలు అంతా కలగాపులగమైన ఈ సమాజంలో మంచి, చెడు, దౌష్ట్యం, ధర్మం అన్నీ ఎప్పుడూ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. ఒక కార్యాన్ని మెచ్చుకొనే వారు, ద్వేషించేవారు, అప్రతిష్ఠపాలు చేసేవారు, మంచిని సంపాదించి దాని కసలైన విలువ కట్టేవారు ఎంతోమంది జనులు రకరకాలుగా వుంటారు.

ఒక వ్యక్తి మంచి చేసినా, చెడు చేసినా అతనిపై పరిసరాల ప్రభావం తప్పకుండా వుంటుంది. అలాగే తల్లిదండ్రులు ప్రాణాపాయంలో ఉన్నపుడు వాళ్ళని దిక్కుతోచని పరిస్థితుల్లో దేవుడిలా ఆదుకొని, క్రొవ్వొత్తిలా కరిగిపోయిన ఒక స్త్రీ కథ .... ఒక అబల కథ .... ఈ గాధ.

—రచయిత]

❋

అదో పెద్ద నగరం।

వింత వింత భవంతులు, విచిత్రమైన ప్రజలు, నిరంతరం ఉత్పత్తినే దినచర్యగా, కర్తవ్యంగా భావిస్తూ గాలిలోకి పొగలు కక్కే కర్మాగారములు, అదేవిధంగా కారాగారాల వెనక మురికివాడల్లో నివసించే ప్రజలు యివన్నీ అదో పెద్ద నగరమని చెప్పటానికి తార్కాణాలు.

కారాగారాల వెనక సాధారణంగా వుండే నవాలక్ష పారిశ్రామిక మురికి వాడల్లో ఒకటి 'శ్రామిక నగర్' పేరు పెద్దదేయైనా నగరంలో నలుగుతున్న ప్రజాసమూహమంతా అక్కడే. నాగరికతకు దూరంగా వున్న నరజనుల నమస్తమూ కాపుర ముండేది అక్కడే.

దాదాపు ఓ వెయ్యి జనాభా వుంటుంది. వర్షాలొస్తే నీటిలో స్నానమాడే పూరి గుడిసెలు, ఎండకాస్తే వడ దెబ్బతో హడలిపోయే జనసమూహం. శీతువులో చలినే దుప్పటిగా కప్పుకొనే విచిత్ర ప్రజావాహిని. నిరంతరం కారాగారమే తమ ఆశాజ్యోతిగా, కార్మిక వృత్తియే తమకు జీవనోపాధిగా, శ్రామికుడిగా బ్రతకడమే తమకు గౌరవముగా భావించే శ్రామిక జన సమూహంతో ఆ పారిశ్రామిక వాడ దీనంగా చూస్తుంది, అందమైన భవంతులలో, అరుదుగా వుండే సుఖాలతో కాలక్షేపం చేసే నగర ప్రజావాహినివేపు.

తండ్రి కార్మికుడిగా సంపాయించేది పది రూపాయలైతే, కొడుకు కూడా అదే సంపాదనతో కాలం వెళ్ళబుచ్చుతాడు.

ఆ ప్రజా సమూహంలో పూర్తిగా వ్యతిరేకమైన లక్షణాలు పుణికి పుచ్చుకున్న ఒకే ఒక వ్యక్తి పరమేశం. పరమేశం పుట్టిందీ, పెరిగిందీ, ప్రస్తుతం పని చేస్తున్నదీ ఆ కారాగారంలోనే.

ప్రస్తుతం పరమేశం ఓ కుటుంబానికి తండ్రి. ఎదిగిన యిద్దరు ఆడపిల్లలు, తనవేపు బాధగా చూసే భార్య పరమేశం కుటుంబ సభ్యులు. పుట్టిన ఏకైక కుమారుడు రవి

SEI


IS : 325


* మోటారులు, * పంపులు,

* మోనోబ్లాకులు.

వ్యవసాయానికి, పరిశ్రమలకు

అత్యుత్తమమైనది.




—: తయారించువారు :—

సదరన్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్స్

343, అవనాశి రోడ్డు-కోయంబత్తూరు-641 037.

*

బ్రాంచీలు :—

30, తంబుచెట్టి వీధి, మదరాసు-600 001.

38, అరుణాచల ఆచారి వీధి, సేలం-636 001.

దక్షిణ ప్రాంతానికి విక్రయ ఏజెంట్లు :—

గార్డెన్ ఉడ్ రాఫే ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్,

7/31, బీచ్ రోడ్డు, మదరాసు-600 001.

యిప్పుడు లేడు. ఫ్యాక్టరీ వెలువరించే రకరకాల కాలుష్య పదార్థాలను తనలో కలుపుకుని ప్రవహించే పెద్ద కాలువ బలి తీసుకున్న ఎంతో మందిలో రవి కూడా లేకపోయాడు.

రవినే నిరంతరం గుర్తు చేస్కుంటూ, రవి లేని జీవితాన్ని అసహ్యంగా తలుస్తూ, పెళ్ళీడు కొచ్చిన ఆడపిల్లల వేపు ఆందోళనగా చూస్తూ, మధనపడటమే ఓ అలవాటుగా, బాధ్యతగా, కర్తవ్యంగా మారిపోయింది పరమేశంకి.

చాలని పెన్షన్ డబ్బులతో సరిపెట్టుకుంటూ జీవితం గడిపే ఆ కుటుంబాని కెదురైన చిక్కు లెన్నెన్నో.

* * *

పరమేశం వర్కుషాప్‌లో ప్లేనింగ్ మెషిన్ ఆపరేటర్‌గా పనిచేసే రోజులవి. నెలయ్యేక వచ్చే మూడు వందలతో, ఒ. టి.లు చేసి సంపాదించే మరికొంత డబ్బుతో పరమేశం కుటుంబం హాయిగా ఉండేది. రోజూ బడిలో నుంచి వచ్చే పిల్లలను తృప్తిగా ముద్దాడి, ప్రేమగా లాలించే పరమేశం జీవితంలో కష్టాలు మొదలయ్యాయి.

ఆ రోజు పరమేశం, రవిని సిగరెట్లు తెమ్మన్నాడు. రివ్వు రివ్వున దూసుకుపోతున్న రవి సిగరెట్లు పట్టుకొస్తూం డగా....ప్రక్కనే వున్న పెద్ద కాలువదగ్గర పిల్లలు ఆడటం కనిపించింది. పరుగు తీశాడు....పరుగు స్పీడు వల్లన కాలు జారి కాల్వలో పడ్డాడు. అంతే!....ఆ బురదలో కూరుకు పోయిన రవికి ప్రాణాలు అట్టేసేపు నిలవలేదు.....

అప్పటి నుంచీ పరమేశం అదే ధ్యాసతో .... అదే చింతతో, అదే ఆందోళనతో నిరంతరం బాధపడ సాగాడు.

కారాగారంలో సూపర్‌వైజర్ కొన్ని రెక్టాంగులర్ పీస్ లిచ్చి, ఫ్లాట్స్ కట్ చెయ్యమన్నాడు, పరమేశంని. పరమేశం పీస్‌లు తీసుకుని, ప్లేనింగ్ మెషెన్ బెడ్‌కు బిగించాడు. క్రింద నున్న గార్‌వీల్ పొజిషన్ చూడకుండా మెషెన్ ఆన్ చేశాడు. అంతే! క్రింద నున్న గార్‌వీల్ పరమేశం కుడికాలుని లోపలికి లాగివేసింది....ముక్కగా చేసి మొండికాలుని మిగిల్చింది.

ఆ రోజునుంచీ పరమేశం చేసే పని మంచంమీద పడుకోవటమే అయింది. కాలు పోయినా, ఏదో పనిచేసి బ్రతకొచ్చనే ధీమాతో వున్న పరమేశంకు ఎదురీతే అయ్యింది. తను సంపాదించక పోగా, వచ్చే పెన్షన్ డబ్బులు పరమేశంకు వచ్చిన పక్షవాతానికి, పోయిన కాలు నయం చెయ్యటానికే ఖర్చవుతున్నాయి. యిక పరమేశం కుటుంబము బ్రతకటానికి ఆధారం ఏది? ఫ్యాక్టరీనుంచి పరమేశం ఏక్సిడెంట్ నిమిత్తం వచ్చిన 5000 రూపాయలను

పరమేశం అనారోగ్యమే గుటకాయ స్వాహా చేసింది. ఇక మిగిలే దెక్కడ?

కన్నీటి వరదలో... కష్టాల కడలిలో....కొట్టు మిట్టాడుతున్న పరమేశం కుటుంబాన్ని పోషించటానికి మిగిలింది ముగ్గురు....పరమేశం భార్య కాంతం, కుమార్తెలు రమ మరియు ఉమ.

భర్తలో వికలాంగత్వాన్ని, నిస్సహాయ స్థితిని, నిస్తేజమైన ముఖాన్ని చూడలేక కొంగుతో కన్నీళ్ళు తుడుచుకోవటమే కాంతం పనయింది.

ఆడదానికి సమాజ మేర్పరచిన హద్దుల్లోనే వుంటూ, ఉంటే తిని, లేకపోతే పస్తులతో గడుపుతున్న రమ, ఉమలు ఏం చెయ్యగలరు?....పని చేస్తే శ్రామిక నగర మంతా గొంతెత్తి కూస్తుంది ...'మగాడిలా పన్చేస్తున్న వీళ్ళు ఆడపిల్లలేనా' యని....

తన పిల్లలను తన పూరింటి పరిధిలోనే వుంచాలని, ఎన్ని కష్టాలొచ్చినా గడప దాటకుండానే వుంచి, వాళ్ళనెంతో మంచి వారిగా తీర్చి దిద్దాలని ప్రయత్నించిన పరమేశం తన పిల్లలను పనిలోనికి పంపడానికి ఒప్పుకుంటాడా?....

కాని తప్పదు....రమ, ఉమలు పని చేసి డబ్బు సంపాదించాలి. సమాజం ఎన్ని పిచ్చికూతలు కూసినా భరించాలి. అమ్మలక్కలు ఎంత ఆడిపోసుకున్నా తాము కష్టపడి ఏదో పని చేయాలి. కారణం ప్రస్తుత పరిస్థితుల్లో డబ్బు లేకపోతే తమ కుటుంబం పస్తుల్లో ఉండటమే కాకుండా.... తల్లి కాంతం ప్రాణాలు పోయేలాగున్నాయి. ఒక్క గంట మందు లివ్వకపోతే పరమేశం పరిస్థితిని చూసిన ఎవ్వరైనా వెక్కి వెక్కి ఏడుస్తారు ...

ఏదో పని చెయ్యాలని దీక్ష బూనిన రమ, ఉమలు బిస్కట్స్ పేక్ చేసే విభాగంలో పనికి చేరిన తర్వాత ఏరోజు కారోజు సజావుగా సాగిపోసాగింది, పరమేశం కుటుంబ పరిస్థితి.

లేలేత చీకట్లు తొలగి, కొంగ్రొత్త కాంతి రేఖలు విచ్చుకబోతా యనుకున్న పరమేశం కుటుంబానికి అగ్ని పరీక్ష యెదురైంది.

పరమేశంకు పక్షవాతం ఎక్కువైంది....దీపావళి పండగొచ్చిందని....పెన్షన్ డబ్బులోని కొంత సొమ్ము తీసి క్రొత్త దుస్తులు తీసుకోమన్నాడు పరమేశం, కుటుంబ సభ్యుల్ని. దాని ఫలితంగా కొన్ని మందులు వాడకపోవటం జరిగింది. అందువలనే పరమేశం జబ్బు తీవ్రతరమైంది.


'ఎస్' బీడీల ఎగుమతి





కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్. ఎ. హబీబీర్ రహూమాన్ అండ్ సన్సు, గుడియాత్తం వారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతే కాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం, సింగపూరు మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశ పెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారు చేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టె వంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

అద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

దానితో అప్పటికే ఎన్నో ఎదురుదెబ్బలు తిన్న కాంతం ఈ సంఘటనను సహించలేక పోయింది. పెళ్ళీడు కొచ్చిన పిల్లలకి ఎప్పుడేం జరుగుతుందో యని ఓ ప్రక్క భయం. జబ్బు తీవ్రతరమైన పరమేశం తన ఆరోగ్యాన్ని మట్టిలో కలిపి మాయమవుతాడేమో నన్న భయం పీడిస్తూంటే కాంతం మనసు వికలమై....మంచం పట్టింది.

ఇప్పు డిప్పుడే తల్లిదండ్రుల నిద్దరిని ఆరోగ్యవంతుల్ని చెయ్యాలంటే డబ్బులేదు .... పూరి గుడిసె మీద అప్పు తెచ్చినా పరమేశం జబ్బుకోసమయిన ఖర్చులో అది లెక్కలేకుండా పోయింది. డాక్టరు విపరీతంగా మందులు రాస్తున్నాడు. యింజక్షన్లు చేస్తున్నాడు వాళ్ళ పరిస్థితి చూసి కొన్నిసార్లు ఫీజుకూడా తీసుకోవటం లేదు, రమ, ఉమలకి ఏం తోచటం లేదు.

తీవ్రంగా ఆలోచించింది రమ....డబ్బు లేకపోతే తల్లిదండ్రులు మరణించక తప్పదు....ఇది కాకపోతే ఒక్కటే మార్గం - కుటుంబమంతా సామూహిక ఆత్మహత్య చేసోక్కోవటమే. అలా మాత్రం జరగకూడదు.




ఏదో తళుక్కుమని ఆలోచన మెరిసిన రమ ఒక నిర్ణయానికొచ్చి తిన్నగా బిస్కట్స్ కంపెనీకి దారి తీసింది.

మేనేజర్ రామారావు లోపల సిగరెట్ కాలుస్తూ ఏదో ఫైలు చూస్తున్నాడు.

ఆతృతగా లోపలికెళ్ళి, దీనంగా అడిగింది. ''అప్పు కావాలి....ఐదొందలు''

''ఏదైనా హామీ చూపించాలి....మరేదైనా విలువైన వస్తువు తాకట్టు పెట్టాలి'' చెప్పాడు మేనేజర్ రామారావు.

ప్రతి రోజూ తన వేపు కామదాహంతో చూసే ఆ రామారావు 'తాకట్టు కావాలి' అంటున్నాడు. తనవద్ద ఏమీ లేదు ...ఏం చెయ్యాలి??? రమ హృదయంలో సముద్రపు హోరులు.

కాని తనకి డబ్బు కావాలి.... అందుకే రామారావుతో చెప్పింది.

''నా మానం కన్న విలువైన వస్తువు నా దగ్గర మరొకటి లేదు, తాకట్టు పెట్టడానిక్కి....''ఎదలోపల అగాధాల్లో నుంచి వచ్చిందా మాట....

అప్పటివరకూ అదోలా చూసిన రామారావు, ఇప్పుడు కామంతో కొండెక్కిన కళ్ళతో, క్రూరంగా చూసాడు.... మరుక్షణం తన కామపు కబంధ హస్తాల్లో బంధించాడు రమని....

రమ అవసరం గడిచింది. రామారావు కోరిక తీరింది. రమ తల్లిదండ్రులు బ్రతికారు.

కాని రమని వ్రేలెత్తి చూపింది, ఈ దుష్ట సమాజం 'నువ్వు వేశ్యవని' ఎలుగెత్తి చాటింది. 'నువ్వు శీలం పోయిన ఆడదానివని'. గ్రామిక నగరు గొంతెత్తి కూసింది 'నువ్వు పతితవి'.

కుటుంబం సుఖంగా ఉండటానిక్కి, మానం తాకట్టు పెట్టిన రమ ఈ సమాజంలో బ్రతకలేకపోయింది. వేశ్యలలో కలిసింది. గంట కొకరితో గడిపింది. మగవాళ్ళ ముందు ఆడమన్నట్లు ఆడింది. కాని ఆ గుండెల్లో రగిలే అగ్నిజ్వాలలను ఎవరు గుర్తిస్తారు? ఆ మనస్సులో మటుమాయమైన ప్రశాంతిని ఎవరు పసిగడ్తారు? ఆ హృదయంలో పొంగుతున్న ఆవేదనను ఎవరు సమర్థిస్తారు!.... కాని సింపుల్‌గా సమాజం ముందు నిలబెడ్తారు .... నువ్వు 'వేశ్యవని' గొంతులు ఎండేవాక చాటుతారు. 'నువ్వు పనికిరాని పతితవని.'